TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 68 గురువారం, జనవరి 02 2025 , పేజీలు - 4 వెల : 2/- | https://epaper.manaprajaprathinidhi.com | PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 01:**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురా వాలని ఆకాంక్షించారు. 'హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సు తో ఆశీర్వదించబడాలి' అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

- 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం
- క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన



**హైదరాబాద్,జనవరి1:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ వివరాలు 2లో

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

- ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు
- మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు
- పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు



**/హైదరాబాద్,జనవరి1:**కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం వివరాలు 2లో

## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా



**/హైదరాబాద్,జనవరి1:** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబస్‌లో వివరాలు 2లో

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష




## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే...



- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ


**/హైదరాబాద్,జనవరి1:**ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు వివరాలు 2లో

## రెండు రోజులు రూ.680 కోట్ల మద్యం విక్రయాలు



**హైదరాబాద్,జనవరి1:**నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం అమ్మకాలతో ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం సమకూరింది. డిసెంబర్ 30, 31వ తేదీల్లో (రెండు రోజుల్లో)నే రూ.680కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 31 వతేదీన రూ.282 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా, డిసెంబర్ 30వ తేదిన రూ.402కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,620 వైన్స్ షాపులు, 1,117 బార్ అండ్ రెస్టారెంట్, పబ్‌ల ద్వారా వివరాలు 2లో

## 16 మంది టీచర్లపై వేటు



## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఫాం లను పరిశీలించారు.ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు.

## మాదాపూర్‌లో ఐటి కంపెనీలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,జనవరి1:** మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ఓ వాణిజ్య సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భవనం ఐదో అంతస్తులోని నిపున్ ఐటీ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని రెండు ఫైరింజన్లతో మంటలు ఆర్పివేశారు. అగ్ని ప్రమాదంలో కార్యాలయంలోని సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిబూడిదయ్యాయి. వాణిజ్య సముదాయంలో మంటలు చెలరేగడంతో మిగిలిన కార్యాలయాల్లోని సిబ్బంది ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష



**హైదరాబాద్,జనవరి1:** టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే...

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరుగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరికికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## రెండు రోజులు రూ.680 కోట్ల మద్యం విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్సైజ్ శాఖకు ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. ఇక డిసెంబర్ 23వ తేదీన రూ. 193 కోట్లు, 24న రూ. 197 కోట్లు, 26న రూ. 192 కోట్లు, 27న రూ. 187 కోట్లు, 28న రూ. 191 కోట్లు, 30న రూ. 402 కోట్లు, 31న రూ. 282 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. **40 టీంలతో ఎక్సైజ్ దాడులు..** నూతన సంవత్సర వేడుకల్లో 40 టీంలతో ఎక్సైజ్ దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున రెండు గంటల వరకు జరిగిన దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశామన్నారు. రెండు చోట్ల గంజాయి పట్టుకోవడంతో పాటు ఒక పబ్బు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని ఆయన తెలిపారు. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి తో పాటు 17 మంది అధికారులు నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి అక్రమ మద్యం, డ్రగ్స్ ఆక్రమ రవాణా గురించి పర్యవేక్షించారు. నూతన సంవత్సర సంబరాల్లో విధులు నిర్వహించిన సిబ్బందిని వివి కమలా సన్ రెడ్డి అభినందించారు. **287 ఈవెంట్స్ ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం..** నూతన సంవత్సర వేడుకలకు ఎక్సైజ్ శాఖ 287 ఈవెంట్స్‌కు అనుమతులిచ్చింది. ఈ అనుమతుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ. 56.46లక్షల ఆదాయం సమకూరింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 అనుమతులు ఇవ్వగా మిగిలిన జిల్లాల్లో 44 అనుమతులు ఇచ్చారు. ఈవెంట్ అనుమతుల్లో రూ. 2.50 లక్షలతో ఒక అనుమతి, రూ. లక్ష తో మూడు అనుమతులు, రూ. 50 వేలతో ఏడు అనుమతులను ఇచ్చారు. 2023 డిసెంబర్ 31వ తేదీన 224 అనుమతులకు మంజూరు చేయగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చింది.


## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్,జనవరి1:** కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

## షరతుల పేరుతో రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం

- రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు



**సంగారెడ్డి,జనవరి1:** షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు.

## 16 మంది టీచర్లపై వేటు




**హైదరాబాద్,జనవరి1:** యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 3న ఇందిరా పార్కు వద్ద బిసిల భారీ మహాసభ




**హైదరాబాద్,జనవరి1:** బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవు తాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్దతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు.

## మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉమారాణికి సన్మానం





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్.** 2025 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభ సందర్భంగా మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ హైదరాబాద్ నారాయణగూడ లోని తాజ్ మహల్ హొటల్లో బుధవారం రోజు కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ మహోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్ మాజీ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం,

విశిష్ట అతిథిగా డాక్టర్ ఓలేటి పార్వతీశం సాహితీవేత్త, పూర్వ దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ ఆత్మీయ అతిథులుగా కళా రత్న కవిశ్రేష్ట బిక్కి కృష్ణ,సుప్రసిద్ధ కవి విమర్శకులు, సీనియర్ పాత్రికేయులు, అధ్యక్షులు, నవ్యాంధ్ర రచయితల సంఘం, శ్రీ నాగేశ్వరం శంకరం అధ్యక్షులు తెలంగాణ రచయితల సంఘం, గజల్ క్వీన్ వాసిరెడ్డిమల్లీశ్వరి ప్రముఖ సాహితీవేత్త భాషా పరిశోధకురాలు, ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత , ఎ యల్ కృష్ణా రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రముఖ సాహితీవేత్త కవితా విశ్లేషకులు, సాధనాల వెంకటస్వామి నాయుడు సినీ గీత రచయిత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణనంది బహుమతి గ్రహీత మొదలగువారు పాల్గొన్న ఈ కార్యక్రమం లో డాక్టర్ వి డి రాజగోపాల్ గారు రిటైర్డ్ డైరెక్టర్ గనులు,భూగర్భ శాఖ రాసిన

“ ఓ మనిషీ మారవా”అనే సందేశాత్మక కవితా సంపుటి తో పాటు మరి కొన్ని పుస్తకాల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా కవి సమ్మేళనంలో సుమారుగా 70 మంది కవుల కవితల ‘ఈ’ బుక్ ని కూడా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో భాగంగా మర్పడగా స్కూల్లో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఇప్ప ఉమారాణి రాసి ఆలపించిన కవితా గానానికి గాను ప్రశంషాలు అందుకున్నారు.

## ఆర్థిక సాయం చేసి మిఠాయిలు పంపిణీ చేసిన మందపాటి



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 01.**ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని భరణిపాడు గ్రామంలో గల బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నేత మందపాటి మహేశ్వరరెడ్డి గ్రామంలోని క్రీస్తు సంఘం చర్చి నందు విశ్వాసులకు,పాస్టర్ కు నూతన సంవత్సరం సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామానికి చెందిన పర్సా ఏసు కనిష్ఠ కుమార్తె సౌజన్య పేదరికంతో పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో:- మందపాటి వెంకటరెడ్డి, సునీత,షేక్ ఇబ్రహీం,సలీం,మాదిరాజు మురళీ,గుళ్ళపూడి రమేష్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...** సంవత్సరంలో చివరి రోజు అయిన డిసెంబర్ 31, 2024 మంగళవారం రాత్రి వెలికట్ట గ్రామానికి చెందిన మెరుగు భానుచందర్ వయస్సు 22, తండ్రి బాలనర్స్ అనే యువకుడు బైక్ నెంబర్ టీఎస్36ఎం 6378నెంబర్ గల బైక్ పైన స్వంత పని మీద రాత్రి 9:00 గంటల సమయం లో విశ్వనాథ పల్లి కి వెళ్లి తిరిగి రాత్రి11:30 సమయం లో వస్తున్న సమయం లో రాజీవ్ రహదారి పైన ఉన్నా ఎస్సార్ బంక్ దగ్గర బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కరెంట్ ఫోల్ కు డీ కొన్న ప్రమాదం లో భానుచందర్ తలకు తీవ్ర గయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోగా బైక్ వెనకాల కూర్చున్న భాను ప్రకాష్ కు గాయాలు అయ్యాయని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతన్నామని కుకునూర్ పల్లి పోలీసులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెంది మృతుడు వృత్తి రీత్య ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, అందరితో కలుపుగోలుగా ఉండే భానుచందర్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం జీర్ణించుకోలేక పోతున్నట్టు స్నేహితులు, గ్రామస్థులు కన్నీరు మున్నీర్ అయ్యారు .

### పవన్ సాయి హాస్పిటల్ అధినేత ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు....



**మనప్రజాప్రతినిది//తెలుగు దిన ప్రత్రిక నకిరేకల్ నియోజకవర్గం,** హైదరాబాద్ మహానగర కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు తమ వైద్యంతో సేవలందిస్తూ...ఆలేటి అంటేనే ప్రజలకు కొండత ధైర్యంగా అండగా ఉంటున్న ప్రజా సేవకుడు...తన సొంత ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ప్రతి బుధవారం మన నకిరేకల్ హరికృష్ణ హాస్పిటల్ కి వస్తాడు...

ఈ రోజు మొదటిసారి హాస్పిటల్ కి వచ్చిన సందర్భంగా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారిని కలిసి శాలువాతో సన్మానంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది...

ఈ కార్యక్రమంలో బోడ సునీల్ బండ్లపెల్లి శ్రీనివాస్ కారుపాటి అంబేద్కర్ బట్ట శ్రీను అల్లి అంజన్ కుమార్ బాకీ వెంకటయ్య వంటెపాక రఘు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## న్యూ ఇయర్ వేడుకలు



**మన ప్రజా ప్రతినిధి ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్ రాజ్ కుమార్ జనవరి 1**/నూతన సంవత్సర వేడుకల్లో అల్లాదుర్గం మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి 12:00 కాగానే కొత్త వెలుగులు రావాలని కోరుకుంటూ యువత కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముస్లాపూర్ గ్రామంలో ఎం జి ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో దేవ భూషణం గారి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటూ పాత సంవత్సరానికి గుడ్ బై చెప్పి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

## ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి తుమ్మల!





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 01.** ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయాన్నే వేకువ జామునే తన పర్యటన ప్రారంభం చేశారు.ముందుగా పట్టణంలోని వేంసూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ నిధి ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఆసుపత్రి యాజమాన్యం తుమ్మలకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెల్ది జగన్ మోహన్ రావు,ఫైజుద్దీన్ , బొమ్మనబోయిన వెంకటేశ్వర రావు,తుమ్మల,మట్టా అభిమాను లు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు

### చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీస్ స్టేషన్ బుధవారం రోజున తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ గారు

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.

ఎస్పీ గారి వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జనవరి 01,**సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శ్రీ చైతన్య




కుమార్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి అదేశానుసరం చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్ణం పల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద వాహదారులకు, స్థానికులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ఫ్రీ నంబర్కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ రాజు, విఠల్,తదితరులు పాల్గొన్నారు

### జాతీయ బీసీ యువజన సంఘం ఇల్లంతకుంట మండల కమిటీ నియామకం



**మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 01 జనవరి** జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఇల్లంత కుంట మండల కమిటీని నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇల్లంతకుంట మండల గౌరవ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన తిప్పారపు శ్రవణ్, అధ్యక్షులుగా కందికట్కూర్ గ్రామానికి చెందిన భూమల్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా రహీం ఖాన్ పేటకు చెందిన బత్తిని స్వామి, ప్రధాన కార్యదర్శిగా తిప్పారపు వంశీ, కార్యదర్శిగా చక్రాల కార్తీక్, సహాయ కార్యదర్శిగా ఇంద్ర సాయి గణేష్, కోశాధికారిగా కొమ్ముల శ్రీనివాస్ నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎగుర్ల ప్రశాంత్,చందుర్తి,నాగ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ఏర్పాటుతో గ్రామంలో అర్ధరాత్రి ఉద్రికత గ్రామంలో కొనసాగుతున్న పోలీసు బందోబస్తు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, జనవరి 1,** మెదక్ జిల్లా నార్సింగ్ మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో అర్ధరాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది , నార్సింగ్ మండలం వల్లూరు గ్రామంలో దళిత సంఘం వారు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు, గ్రామంలో ఉన్న మరొక వర్గం వారు ఇక్కడ ఏర్పాటు చేయవద్దంటూ అడ్డు చెప్పడంతో ఉద్రికత నెలకొంది స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రామయంపేట్ సీఐ, నార్సింగ్ ఎస్సై తమ సిబ్బందితో గ్రామంలోకి వచ్చి ఇరు వర్గాలకు నచ్చ చెప్పడం జరిగింది, తిరిగి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## శ్రీ స్వర్గీయ ముత్యంరెడ్డి 80 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన చేగుంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జనవరి 1,** మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రం లోని గాంధీ చౌరస్తా లో మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చెరుకు ముత్యం రెడ్డి, రైతు కాబట్టి రైతులు పడే కష్టాలను చూసి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు తొలగించి, సబ్సిడీలు అందించి, నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతులకు అధిక దిగుబడి, లాభాలు వచ్చే విధంగా చేశారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నిస్వార్ధ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న మహా నేత చెరుకు ముత్యం రెడ్డి, రైతు బాంధవుడుగా, అభివృద్ధి ప్రదాతగా, పేదల పెన్నిధిగా చిరస్థాయిగా ఈ రాష్ట్రంలో, దుబ్బాక నియోజకవర్గం లో నిలిచిపోయారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సమానత సాధన మన లక్ష్యం,చేయి చేయి కలుపుదాం చైతన్యం నింపుదాం:జాజిరి జ్యోతి,ఐద్వా సత్తుపల్లి మండల కార్యదర్శి




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 01.** ఐద్వా సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు సిద్దారం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా జాజిరి జ్యోతి మాట్లాడుతూ 2024 లో ఎన్నో ఆనందాలను, కొన్ని చేదు జ్ఞాపకాలను మిగిల్చి వెళ్ళిపోతుంది. నూతన ఉత్సాహంలో మరో ఏడాదిలోకి అడుగుపెడుతున్నాము. తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకున్న మహిళలు మన మధ్యలో ఎందరో ఉన్నారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యులపై భారాలను మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్య అవసరాల ధరలు తగ్గించి, రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు ఎలగం పార్వతి, రేసు లక్ష్మి, వెంకట నరసమ్మ, సమ్మక్క, కిరణ్మయి, తిరుపతమ్మ, నాగమణి, నారాయణమ్మ, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో కిసాన్ సెల్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు



**కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 01.** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు కల్లూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కల్లూరు పట్టణంలో స్థానికంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా కల్లూరు మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు శీలంబ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అహర్నిశలు కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు అని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గోసు వెంకటకృష్ణ కిసాన్ మండల ఉపాధ్యక్షుడు మత్తిని శ్రీనివాసరావు షేక్ పెద్ద మస్తాన్ బాజీ అయిలూరి శ్రీనివాస్ రెడ్డి సీతారాములు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు మట్టా కుటుంబం అండ! మిఠాయిలు పంపిణీ చేసిన మట్టా దంపతులు!







**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 01.**జర్నలిస్టుల కు నాటి నుండి నేటి వరకు మాత్రమే కాదు ఎల్లప్పుడూ డాక్టర్ మట్టా దయానంద్,ఎమ్మెల్యే మట్టా రాగమయి కుటుంబం అండగానే వుంటుందని మట్టా దంపతులు సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా మిత్రుల ఆత్మీయ పలకరింపు సమావేశంలో అన్నారు.అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో:- దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,తోట సుజలరాణి,దొడ్డ శ్రీను,చెన్నారావు,కమాల్ పాషా,పలు పత్రికల, ఛానళ్ల రిపోర్టర్స్ పాల్గొన్నారు.

# బేరియం బాప్టిస్ట్ చర్చిలో చీరల పంపిణీ



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)** బేరియం బాప్టిస్ట్ చర్చిలో చీరలు పంపిణీ చేసిన చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత

నూతన సంవత్సరం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ బజార్లో బేరీయన్ బాప్టిస్ట్ చర్చిలో మహిళలకు బుధవారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరితలు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు బాప్టిస్ట్ బిలీవర్స్ చర్చ్ వారు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఒకటో వార్డు కౌన్సిలర్ కొనతం చిన వెంకట్ రెడ్డి కౌన్సిలర్ వేమూరి నాగవేణి నాయకురాలు కొణతం మంజుల బచ్చలకూరి ^నంద చర్చి పాస్టర్ రీడ్జోన్ తదితరులు పాల్గొన్నారు

# శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**మన ప్రజాప్రతినిధి//మద్దూరు జనవరి 01** మద్దూరు పట్టణ కేంద్రం నుంచి అయ్యప్ప స్వాములు కేరళ శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి బుధవారం రోజు బయలుదేరి వెళ్ళినారు. గత 41 రోజుల నుంచి అయ్యప్ప దీక్ష తీసుకొని స్వామిని ప్రతిరోజు పూజలు చేసి వారి దీక్ష పూర్తి చేసుకుని ఇరుముడితో శబరిమలై కి గురుస్వాములు, గదా,కత్తి,కన్య, స్వాములు తదితరులు బయలుదేరి వెళ్ళినారు.

# హైదరాబాద్ మెట్రో రైల్ డీపీఆర్‌లకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెట్రో కారిడార్ల పొడిగింపునకు సంబంధించిన డీపీఆర్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో హైదరాబాద్ ఉత్తర భాగంలో మెట్రో రైల్ కల నెరవేరబోతున్నది. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు 23 కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కిలోమీటర్లు మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.వెంటనే డీపీఆర్‌లను తయారు చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్యారడైజ్ నుంచి మేడ్చల్ (23 కి.మీ లైన్) : ఈ లైన్లో? తాడ్‌బంద్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైల్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు.జేబీఎస్ నుంచి మేడ్చల్ (22 కి.మీ లైన్) : కారా?నా, తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్‌పేట వరకు ఈ మెట్రో రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# దేశీయ రూట్లలో వై-ఫై సేవలు.. ఎయిర్ ఇండియా విమానాల్లో ఫస్ట్..!

**హైదరాబాద్:**టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ సర్వీసులు అందిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. తన ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ 787-9, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో విమానాల్లో వై-ఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు తెలిపింది. దేశీయంగా విమానాల్లో ఇన్-ఫ్లైట్ వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్ చేస్తున్న తొలి సంస్థగా టాటా సన్స్ ' ఎయిర్ ఇండియా నిలిచింది.గతేడాది జూలైలో అంతర్జాతీయ రూట్లలో నడిచే విమానాల్లో వై-ఫై సర్వీస్ ఆఫర్ చేసింది విస్తారా ఎయిర్ లైన్స్. అయితే, నవంబర్‌లో ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్ లైన్స్ విలీనమైంది. విమాన ప్రయాణికులకు మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో వై-ఫై ద్వారా ఇంటర్నెట్ సేవలు ఉపయోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికం శాఖ గత నవంబర్ నెలలో ప్రకటించింది. 10 వేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానంలో ఈ వై-ఫై సేవలు అందుబాటులోకి తేవాలని పేర్కొంది.ఈ నేపథ్యంలో దేశీయ రూట్లలో ప్రయాణించే విమాన సర్వీసుల్లో వై-ఫై కనెక్టివిటీ తెస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ రూట్లలో నడిచే ఎయిర్ బస్ ఏ350, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో, బోయింగ్ బీ787-9 విమనాల్లో ఎయిర్ ఇండియా తెలిపింది. ఇంట్రడ్యూసరీ పీరియడ్‌లో భాగంగా దేశీయ సర్వీసుల్లో వై-ఫై సేవలు కాంప్లిమెంటరీగా అందిస్తారు.'వై-ఫై సేవలు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు ఒకటి కంటే ఎక్కువ పరికరాలతో ఇంటర్నెట్ తో కనెక్ట్ కావచ్చు. నెట్ బ్రౌజింగ్, సోషల్ మీడియాలో చాటింగ్ చేయొచ్చు. బంధు మిత్రులకు టెక్ట్స్ మెసేజ్‌లు పంపొచ్చు' అని ఎయిర్ ఇండియా తెలిపింది.

# ఫైనాన్స్ వేధింపులతో యువకుడి మృతి

**కమలాపూర్, జనవరి 1:** ఫైనాన్స్ వేధింపులతో యువకుడు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన ఆకునూరి రాకేశ్(24) ఆర్మాన్ ఫైనాన్స్ కంపెనీలో రూ.75 వేల అప్పు తీసుకున్నాడు. ఇందుకు నెలకు రూ. 4,350 చొప్పున 24నెలలు చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు నెలలుగా కిస్తీ చెల్లించలేదు.ఫైనాన్స్ సిబ్బంది డబ్బుల కోసం ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురిచేశారు. దీంతో మానసిక ఒత్తిడికి గురైన రాకేష్‌కు మంగళవారం గుండెపోటు రావడంతో చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**నేరేడుచర్ల ( మన ప్రజాప్రతినిధి దినపత్రిక )ం**
గత అనేక సంవత్సరాలుగా సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల లో మున్సిపాలిలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్యులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ సిబ్బందిని అడుగడుగున వివక్షతకు గురవుతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి కార్మికులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. దాన సంస్కారాల ఖర్చులకోసం 30 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ , ఈపీఎఫ్,అందరికీ అమలు చేయాలన్నారు. పెరుగుతున్న జనాభాకు కనుగుణంగా కార్మికులను అన్ని విభాగాల్లో పెంచాలన్నారు.

డిమాండ్స్,

1) కాంటాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్, ఫిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలి,2) రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ,, 26,000/- ఇవ్వాలి,
3) రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా విధానాలు చెల్లించాలి,
4) రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎన్ని గంటల పని దిన విధానాన్ని అమలు చేయాలి,
5) పారిశుద్ధ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి,
6) కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి,
7) సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానమేతనం ఇవ్వాలి,
8) జనాభాకు అనుగుణంగా వివిధ విభాగాల్లో కార్మికులను పెంచాలి,
9) మున్సిపాలిటీలుగా మారిన గ్రామపంచాయతీలలో పర్మనెంట్ ఉద్యోగులను మున్సిపాలిటీలలో కూడా పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించి అన్ని హక్కులు అమలు చేయాలి,
10) వయసు మీరిన అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సిపిఐ జిల్లా సమితి సభ్యుడు అమరారపు పున్నయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, నూతన గంటి నరసమ్మ, ఉన్నారు

# 40 ఏళ్లు దాటిన స్త్రీలు కచ్చితంగా ఈ ఆహారాలను తీసుకోవాలి



**హైదరాబాద్:** వయస్సు పైబడుతున్న కొద్దీ స్త్రీలలో శక్తి సన్నగిల్లుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. పురుషుల కన్నా స్త్రీలే ముందుగా బలహీనంగా మారుతారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన స్త్రీలలో కండరాలు బలహీనంగా మారుతాయి. ఎముకలు దృఢత్వాన్ని కోల్పోతాయి. దీంతో చిన్న పనిచేసినా అలసిపోతుంటారు. అయితే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా 40 ఏళ్లకు పైబడిన స్త్రీలు ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకుంటే శరీరానికి శక్తి లభించడమే కాదు, ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఇక ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.కోడిగుడ్లు..కోడిగుడ్లలో ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. 100 గ్రాముల కోడిగుడ్లను తింటే సుమారుగా 13 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. కనుక 40 ఏళ్లు దాటిన మహిళలు రోజుకు ఒక కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. కోడిగుడ్లలో శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పలు అమైనో యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక మహిళలు రోజుకు ఒక కోడిగుడ్డును తినాల్సి ఉంటుంది. అదేవిధంగా వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేపలను తింటుండాలి. ముఖ్యంగా సముద్రపు చేపలను తినాలి. 100 గ్రాముల సముద్రపు చేపలను తింటే సుమారుగా 25 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడును యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి.బాదంపప్పు..బాదంపప్పులోనూ ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టుకుని ఉదయం తినాలి. 100 గ్రాముల బాదంపప్పును తింటే సుమారుగా 21 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. బాదంపప్పులో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది. ఈ పప్పులను తినడం వల్ల స్త్రీలు అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే మొలకెత్తిన పెసలను కూడా రోజూ తినవచ్చు. 100 గ్రాముల పెసలను తినడం ద్వారా సుమారుగా 24 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. పెసలు చాలా సులభంగా జీర్ణం అవుతాయి. వీటిల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరానికి కావల్సిన పోషకాలు పెసల ద్వారా లభిస్తాయి. దీంతో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటారు.పప్పు దినుసులు..పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. 100 గ్రాముల పప్పు దినుసులను తింటే సుమారుగా 25 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. పప్పు దినుసుల ద్వారా వృక్ష సంబంధ ప్రోటీన్లు అందుతాయి. ఇవి జీర్ణక్రియను పెంపొందిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. స్త్రీలను అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. కాబట్టి పప్పు దినుసులను వారు కచ్చితంగా తినాలి. అలాగే ప్రోటీన్ల కోసం చియా విత్తనాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 100 గ్రాముల చియా విత్తనాలను తింటే సుమారుగా 17 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ విత్తనాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి.

# న్యూఇయర్ సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్:**చిలుకూరు బాలాజీ ఆలయం, హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్?లోని టీటీడీ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిలుకూరు బాలాజీని లక్ష మందికి పైగా దర్శించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు.

న్యూఇయర్ సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులువరంగల్: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బుధవారం తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వరంగల్ భద్రకాళీ ఆలయం, వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. అలాగే భద్రాద్రి రామాలయంలో ఈరోజు స్వామి వారు



కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దశావతారాల్లో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అలాగే చిలుకూరు బాలాజీ ఆలయం, హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్?లోని టీటీడీ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిలుకూరు బాలాజీని లక్ష మందికి పైగా దర్శించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. అలాగే హిమాయత్ నగర్ ఆలయంలో తెల్లవారు జామున 4 నుంచి శ్రీవారి సేవలు, వీఐపీ, సర్వ దర్శనలు ఉంటాయని ఏఈఓ రమేశ్?తెలిపారు. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయంలో ఉదయం 7 నుంచి దర్శనాలు, సేవలు మొదలవుతాయని తెలిపారు. ఈ రెండు చోట్ల తిరుపతి లడ్డూ విక్రయాలు ఉంటాయన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కాణిపాక ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తుడికీ స్వామి దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో పెంచలకిషోర్ తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు ఉభయదారుల ఆధ్వర్యంలో అభిషేకం, అనంతరం మూల విరాట్‌కు చందనాలంకారం వివరించారు.